# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

ఆదివారం 8 జూన్ 2025 పేజీలు 8




# రాజధానిలో 65 వేల కొత్త ఆటోలు

- ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీతో నడిచే వాటికే అనుమతి
- ఔటర్ రింగ్ రోడ్డు లోపల తిరిగేలా పర్మిట్లు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- వేల కుటుంబాలకు ఉపాధి లభిస్తుంది: మంత్రి పొన్నం

**హైదరాబాద్ పెన్ పవర్:** జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఆటోల సంఖ్యను పెంచేందుకు అనుమతిస్తున్నట్లు రవాణాశాఖ పేర్కొంది. కాలుష్య సమస్య నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో కొత్త ఆటోలకు అనుమతులు ఇవ్వట్లేదు. అయితే నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చివెళ్లే ప్రజలతో ఆటోలకు డిమాండ్ పెరిగింది. ఈ పరిస్థితుల్లో కొత్త ఆటోలకు పర్మిట్ల జారీకి అనుమతివ్వాల్సిందిగా రవాణాశాఖ కమిషనర్ ఫిబ్రవరిలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. పరిశీలించిన ప్రభుత్వం 65 వేల కొత్త ఆటోలకు అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. వాటికి రవాణాశాఖ పర్మిట్లు జారీ చేయనుంది. అయితే కొత్తగా వచ్చే ఆటోలను హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం

-మిగతా 2లో

# 'మీ అంతు చూస్తా'..

## మేయర్ గద్వాల విజయలక్ష్మికి అర్ధరాత్రి ఫోన్‌లో వేధింపులు



**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఫోన్‌లో వేధింపులు కలకలం రేపాయి. అర్ధరాత్రి మేయర్?కు ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు ఓ అగంతకుడు. మేయర్ విజయలక్ష్మీతో పాటు ఆమె తండ్రి కే కేశవరావు అంతు చూస్తానంటూ అర్ధరాత్రి ఫోన్ కాల్స్?తో పాటు వాయిస్ మెసేజ్ పంపి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఇటీవల బోరబండలో చనిపోయిన సర్దార్‌కి సంబంధించిన వ్యక్తి?గా చెప్పుకొచ్చాడు అగంతకుడు. అసభ్యకరమైన పదజాలంతో బెదిరింపులకు పాల్పడుతున్నాడంటూ మేయర్ పీఆర్వో పోలీసులకు కంప్లైంట్ చేశాడు. మేయర్ పీఆర్వో ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు -మిగతా 2లో

# బీఆర్ఎస్ కమీషన్ల కక్కుర్తికి కాళేశ్వరం ప్రాజెక్ట్ బలి..

## ప్రాజెక్ట్ వైఫల్యానికి కేసీఆర్, హరీష్ రావే కారణం




**హైదరాబాద్ పెన్ పవర్:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ కాసుల కక్కుర్తి వల్లే కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోయిందని కాంగ్రెస్ పార్టీ అంటుంటే.. కాళేశ్వరం ప్రాజెక్ట్?పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చి అధికార పార్టీ ఆరోపణలకు హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీష్ రావు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్?పై రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. ప్రాణహిత చేవెళ్ల రూ.30 వేల కోట్లతో పూర్తి అయ్యేది.. కానీ బీఆర్ఎస్ లక్ష కోట్ల

-మిగతా 2లో

### అక్రమ నిర్మాణాలపై ఎవరైనా

# ఫిర్యాదు చేయొచ్చు

## తీర్పు వెలువరించిన హైకోర్టు



**హైదరాబాద్ పెన్ పవర్:** అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేయడానికి వాటి బాధితులే కానవసరం లేదని.. అపరిచితులైనా.. లేదా రోడ్డుపై వెళుతున్న ఏ వ్యక్తి అయినా ఫిర్యాదు చేయవచ్చని హైకోర్టు ఇటీవల వెలువరించిన తీర్పులో స్పష్టం చేసింది. హైదరాబాద్ బేగంపేట బీఎస్ మక్తాలో 400 చదరపు గజాల్లో అనుమతుల్లేకుండా చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ చేగూరి అనిత ఆండాళ్లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ టి.వినోద్‌కుమార్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. "పిటిషనర్, పిటిషనర్ కుమారుడు 200 గజాల చొప్పున కొనుగోలు చేసి విడివిడిగా స్టిల్ట్‌తోపాటు రెండంతస్తుల నిర్మాణాలకు

-మిగతా 2లో

# ఆ పాపం దేశంలోని ప్రతి ఎంపీ, ముఖ్యమంత్రికి చుట్టుకుంటుంది



- బక్రీద్ సందర్భంగా గోవధపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం
- లక్షలాది గోవులను చంపిన పాపం ప్రతి ఎంపీకి తగులుతుందన్న రాజాసింగ్
- గోవధ నిషేధానికి పార్లమెంట్‌లో బిల్లు ఎందుకు తేవడం లేదని ప్రశ్న
- గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్
- గోవధను అడ్డుకుంటున్నందుకే తనను హౌస్ అరెస్ట్ చేశారని ఆరోపణ

-మిగతా 2లో

# అక్రమ నిర్మాణాలపై ఎవరైనా ఫిర్యాదు చేయొచ్చు

- మొదటి పేజి తరువాయి

అనుమతి తీసుకున్నప్పటికీ, తరువాత 400 చదరపు గజాల్లో గ్రౌండ్‌తోపాటు 4 అంతస్తుల నిర్మాణాలకు అనుమతులను సవరించాలంటూ దరఖాస్తు చేశారు. తరువాత పటిష్ఠత, వాస్తు నేపథ్యంలో అయిదో అంతస్తు నిర్మించారు. అనుమతుల సవరణతోపాటు తరువాత క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసినా, దానిపై అధికారులు నిర్ణయం తీసుకోలేదు. ఆ ప్రాంతంలో నివసించని నరేందర్ అనే వ్యక్తి వేసిన పిటిషన్ ఆధారంగా హైకోర్టు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ పిటిషన్‌లో మమ్మల్ని ప్రతివాదులుగా చేర్చకుండా, మా వాదన వినకుండా సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ఆధారంగా జీహెచ్ఎంసీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అప్పీలు దాఖలు చేస్తే సింగిల్ జడ్జి వద్దనే పునస్సమీక్ష కోరాలని, లేదంటే తాజా పిటిషన్ దాఖలు చేసుకోవాలని ఆదేశించడంతో ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారు' అని తెలిపారు. జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ నిర్మాణాలకు అనుమతులను తిరస్కరించినట్లు చెప్పారు. క్రమబద్ధీకరణ కేవలం 2015లోపు చేపట్టిన నిర్మాణాలకే వర్తిస్తుందన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రైవేటు వ్యక్తి అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడంతో హైకోర్టును ఆశ్రయించగా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిందన్నారు. అలాంటప్పుడు పిటిషనర్‌ను ప్రతివాదిగా చేయకపోవడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమన్న వాదన సరికాదన్నారు. అనుమతుల ప్రకారం నిర్మించి, అక్రమ నిర్మాణం క్రమబద్ధీకరణకు అధికారులు అంగీకరించిన తరువాత వారు చర్యలు చేపట్టి ఉంటే.. పిటిషనర్ హక్కుల పరిరక్షణ అంశాన్ని కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని చెప్పవచ్చని, అయితే ఇక్కడ ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేపట్టారన్నారు. అందువల్ల సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు సహేతుకం కావని చెప్పలేమన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు జీహెచ్ఎంసీ ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌లో జోక్యం చేసుకోలేమంటూ కొట్టివేశారు. అయితే పిటిషనర్ పెట్టిన క్రమబద్ధీకరణ దరఖాస్తుపై ఎ.ప్రవీణ్‌కుమార్ కేసులో ఇదే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పరిష్కరించాలని జీహెచ్ఎంసీకి సూచించారు.

## బీఆర్ఎస్ కమీషన్ల కక్కుర్తికి కాళేశ్వరం ప్రాజెక్ట్ బలి..

## ప్రాజెక్ట్ వైఫల్యానికి కేసీఆర్, హరీష్ రావే కారణం

- మొదటి పేజి తరువాయి

ప్రజాధనం వృధా చేసి కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టారని నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ బీఆర్ఎస్ హయాంలోనే కట్టారు.. వాళ్ల ప్రభుత్వంలోనే కూలిపోయిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయినా ప్రత్యామ్నాయంతో పంటలు పండించామని.. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో దిగుబడి వచ్చిందని తెలిపారు. కృష్ణా, గోదావరి నీటి పంపకాల్లోనూ బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. అప్పటి కేబినెట్ సబ్ కమిటీకి కాళేశ్వరం ప్రాజెక్ట్?తో సంబంధం లేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఫౌండేషనే కూలిపోతే లేదు రెండే పిల్లర్లు కూలిపోయాయని హరీష్ రావు అనడం సరికాదని చురకలటించారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణమే అనుమానస్పదమని ఎన్డీఎస్ఏ అంటోందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపూ హరీష్ రావు అవాస్తవిక ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్లలో మేడిగడ్డలో 162 టీఎంసీల నీటిని మాత్రమే ఎత్తిపోశారు. వరదలు రావడంతో అందులో 63 టీఎంసీలు మళ్లీ సముద్రంలోకి వదిలారు. కేవలం 99 టీఎంసీలతో 20 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చారో హరీష్ రావు సమాధానం చెప్పాలని మంత్రి ఉత్తమ్ డిమాండ్ చేశారు. నీటి మళ్లింపు కోసం కాదు.. నిధుల మళ్లింపు కోసమే కాళేశ్వరం ఆనకట్టలు కట్టారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ అవినీతికి కాళేశ్వరం ఆనకట్టలే ప్రత్యక్ష సాక్షమని ఘాటు ఆరోపణలు చేశారు.

రూ.30 వేల కోట్లతో పూర్తయ్యే తమ్మిడిహట్టి ప్రాజెక్టును ఎందుకు పక్కన పెట్టారని ప్రశ్నించారు. కాళేశ్వరం ఆనకట్టల వైఫల్యానికి ప్రధాన కారకులు కేసీఆర్, హరీష్ రావు అని ఆరోపించారు. నాసిరకం పనులతో కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకు భేషరతుగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కమీషన్ల కక్కుర్తికి కాళేశ్వరం ప్రాజెక్ట్ బలైందని ఫైర్ అయ్యారు. నీటి పారుదల శాఖలో గత బీఆర్ఎస్ ప్రభుత్వానివి తప్పుడు నిర్ణయాలని విమర్శించారు. బీఆర్ఎస్ కమీషన్ల కక్కుర్తితో రాష్ట్రానికి శాశ్వత నష్టం జరిగిందని ఆరోపించారు.

# ఆ పాపం దేశంలోని ప్రతి ఎంపీ, ముఖ్యమంత్రికి చుట్టుకుంటుంది

**హైదరాబాద్ పెన్ పవర్:** బక్రీద్ పండుగ సందర్భంగా గోవధ జరుగుతోందంటూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. వ్యవసాయానికి ఉపయోగపడే ఆవులు, ఎద్దులను వధించడం మహా పాపమని ఆయన అన్నారు. ఈ పాపం కేవలం వధించిన వారికే కాకుండా, దేశంలోని ప్రతి పార్లమెంట్ సభ్యుడికి, వారి కుటుంబ సభ్యులకు కూడా తగులుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ పాపం వారిని తరతరాలు వెంటాడుతుందని ఆయన హెచ్చరించారు. గోవధను ఎందుకు నిషేధించడం లేదని రాజాసింగ్ పార్లమెంట్‌ను ప్రశ్నించారు. "గతంలో కొందరు సభ్యులు గోవధ నిషేధంపై ప్రైవేటు బిల్లు పెట్టినప్పుడు మీరు ఎందుకు మద్దతు ఇవ్వలేదో ఆత్మపరిశీలన చేసుకోవాలి" అని ఎంపీలను ఉద్దేశించి అన్నారు. గోవులను చంపి తినేవారితో పాటు, ఈ విషయంలో మౌనంగా ఉంటున్న ఎంపీలకు, ప్రతి రాష్ట్ర ముఖ్యమంత్రికి కూడా ఈ పాపంలో భాగం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పాపానికి గురికాకుండా ఉండాలంటే, రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో గోవధను పూర్తిగా నిషేధిస్తూ చట్టం తీసుకురావాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా, గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గోవధను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నందునే గత రెండు మూడు రోజులుగా తనను గృహ నిర్బంధంలో ఉంచారని ఆరోపించారు.

## 'మీ అంతు చూస్తా'..

- మొదటి పేజి తరువాయి

నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్ వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నానంటూ బోరబండకు చెందిన సర్దార్ ఇటీవల సూసైడ్ చేసుకున్న విషయం తెలిసిందే. సర్దార్ మరణం రాజకీయ రంగు పులుముకుంది. బోరబండలో కాంగ్రెస్ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్, ఆయన కుటుంబ సభ్యులకు ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినందుకే బాబా ఫసీయుద్దీన్?పై బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తోందని కాంగ్రెస్ కౌంటర్ ఇచ్చింది. సర్దార్ మరణాన్ని బీఆర్ఎస్ రాజకీయం కోసం వాడుకుంటోందని ఫైర్ అయ్యింది. ఈ నేపథ్యంలో సర్దార్ మనిషినంటూ గుర్తు తెలియని వ్యక్తి మేయర్?కు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడటం గమనార్హం.

## రాజధానిలో 65 వేల కొత్త ఆటోలు

- మొదటి పేజి తరువాయి

వరకే పరిమితం చేస్తున్నట్లు రవాణాశాఖ స్పష్టం చేసింది. కాలుష్య సమస్యకు దారితీసే డీజిల్, పెట్రోల్‌తో నడిచేవాటికి కాకుండా ఇంధనంగా సీఎన్జీ, ఎల్పీజీ వంటి వాటిని ఉపయోగించే ఆటోలకే అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒక వ్యక్తికి ఒకటికి మించి పర్మిట్లు ఇవ్వొద్దని రవాణాశాఖ స్పష్టం చేసింది.

**సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా..**

ఆటోల సంఖ్య పెరిగినా కాలుష్యం పెరగదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తాజా నిర్ణయంతో 65 వేల కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. 'సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించడానికి ఈ నిర్ణయం ఎంతగానో ఉపయోగపడుతుంది' అని పేర్కొన్నారు.

# సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్ కు సంప్రదించాలి

**అదిలాబాద్:** పెన్ పవర్:సైబర్ నేరాలకు ప్రజలకు అప్రమత్తత ప్రధాన అస్త్రం

సైబర్ బారిన పడిన గంటలోపు సంప్రదిస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువ.

గతవారం జిల్లాలో దాదాపు 15 ఫిర్యాదులు నమోదు ఇన్వెస్టెంట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్ ప్రస్తుతం చలామణిలో ఉన్నవి. జిల్లా సైబర్ బృందం చే ప్రతిరోజు ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు.

భవిష్యత్తు సైబర్ నేరాల తో మాత్రమే ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు వహించాలని సూచన.

రానున్న భవిష్యత్తు ప్రపంచంలో సైబర్ నేరాలకు గురై ప్రజలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన ఖచ్చితంగ కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీసు కార్యాలయం లో మాట్లాడుతూ. సైబర్ నేరాలకు ప్రజలు గురైన వెంటనే 1930 నెంబర్ కి సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాలకు బారిన పడిన గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నష్టం జరిగిన వాటిని తిరిగి రప్పించే అవకాశం ఎక్కువగా ఉన్నందున గోల్డెన్ హవర్ లో ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమైనదని తెలిపారు. సమాజంలో ప్రజలకు జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరిగే ఇన్వెస్టెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్ లాంటివి ఎక్కువగా జరుగుతున్నదని ప్రజలకు వాటిపై పూర్తి అవగాహన కల్పించి, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం ఉత్తమ మార్గమని తెలియజేశారు. వాట్సాప్ గ్రూపుల నందు ఎలాంటి ఏపీకే ఫైల్స్ లను డౌన్లోడ్ చేసుకోకుండా ఉండాలని, వాటి ద్వారా మొబైల్ ఫోను సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతుందని ఇలాంటి వాటికి గురైనప్పుడు వెంటనే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. ముఖ్యంగా ఇన్వెస్టెంట్ ఫ్రాడ్స్ లలో ప్రజలు అత్యాశతో డబ్బులను వారికి విడతల వారీగా అందజేస్తూ చివరికి మోసపోయామనే విషయాన్ని గ్రహిస్తున్నారని తెలిపారు. అనవసరంగా ఇతరుల వ్యక్తులకు క్రెడిట్ కార్డు ఓటిపి నంబర్లను తెలియజేయడం వల్ల డబ్బు నష్టపోతున్నారనే విషయాన్ని తెలిపారు.



ఆదిలాబాద్ జిల్లా నందు గత వారం రోజులుగా నమోదైన పలు కేసుల వివరాలు:

ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి గత రెండు నెలలుగా జైనం బ్రోకింగ్ స్టాక్ ఎక్స్చేంజ్ గ్రూప్ లో పెట్టుబడి పెట్టడం ప్రారంభించారు. ఈ గ్రూపులో సభ్యులు మొదట స్టాక్ ట్రేడింగ్‌పై దృష్టి సారిస్తారు. అయితే, స్టాక్ మార్కెటింగ్‌లో పెట్టుబడి పెట్టి సుమారు 28 లక్షల రూపాయలు నష్టపోయాను. ఈ విషయాన్ని పరిశీలించి, వాట్సప్ గ్రూప్ %ఘుఅంశ్రీవర్‌అఎి ఖీశీతీవమ్ఘుర్% 262" లో ఉన్న సభ్యులు నన్ను మోసగించారని నేను గుర్తించి, సైబర్ కార్యాలయాన్ని సంప్రదించడం జరిగింది.

ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ఒక వ్యక్తి ఒక నకిలీ అక్రమ వెబ్‌సైట్‌లోని బెట్టింగ్ కార్యకలాపాల్లో పాల్గొనమని డబ్బులు ఎక్కువగా సంపాదించవచ్చు అని తప్పుదారి పట్టించిన సైబర్ నేరగాళ్లు. వారు మ్యాచ్ ఫలితాల ముందస్తు అంచనాలు ఇచ్చి, ఖచ్చితమైన లాభాలు వస్తాయని హామీ ఇచ్చారు. అయితే, చెల్లింపు చేసిన తర్వాత తనకు ఎటువంటి సహాయం గానీ, గెలుపు మొత్తం గానీ అందలేదు. అప్పుడే ఇది ఒక మోసం వెబ్‌సైట్ అని అతనికి తెలియ వచ్చింది. ఈ మోసం నందు అతను పదివేల రూపాయలను పోగొట్టుకోవడం జరిగింది.

ఉట్నూరు మండలంలోని చేతన్ కుమార్ అనే వ్యక్తికి వాట్సప్ లో ఒక మెసేజ్ వచ్చింది. మెసేజ్ పంపిన వ్యక్తి పేరు మిస్సు పల్లవి ఝా, ఆమె తనను ప్రైవేట్ కంపెనీలో రిసెప్షనిస్ట్ ఇన్‌ఛార్జ్ అని పరిచయం చేసుకుంది.

ఆమె చెప్పినది ఏమిటంటే, మీరు ఇంటి నుంచే చేసుకోగలిగే పార్ట్ టైం జాబ్ ఇస్తున్నాం, వర్కింగ్ అవర్స్ ఫ్లెక్సిబుల్ గా ఉంటాయి. జాబ్ మరియు జీతం వివరాలు చెప్పనా? అని అడిగింది. ఆ తరువాత ఆమె వివరించింది జాబ్ ఏంటంటే, గూగుల్ మ్యాప్స్ లో హోటల్స్ కి 5 స్టార్ రివ్యూలు ఇవ్వాలి. మీరు రోజుకి పూర్తిచేసే టాస్కులపై ఆధారపడి రోజుకి 2000 నుంచి 8000 వరకు జీతం ఉంటుంది. మీరు ఒక్క టాస్క్ పూర్తి చేస్తే వెంటనే జీతం వస్తుంది, ఆపై తరువాత టాస్క్ ఇస్తాం అని చెప్పింది.

విత్‌డ్రా కోసం సీనియర్ రిసెప్షనిస్ట్ చందాని సంప్రదించమంది. నా డబ్బు తిరిగి ఇచ్చింది. అప్పుడే నాకు ఇది నమ్మకంగా అనిపించింది.

తర్వాత ఆమె మరో ప్రీపెయిడ్ టాస్క్ ఇచ్చింది. నేను ముందుగా తిరస్కరించినా, ఆమె తిరిగి తిరిగి అడుగుతూ మెంటల్‌గా ఒత్తిడి చేసింది. చివరికి నాకు మైండ్ వాష్ అయిపోయి, ఇంకా డబ్బు వస్తుందేమో అనే ఆశతో అంగీకరించాను. అప్పుడు ఆమె నాకు మరో టీచర్ ఐడీ పంపింది పేరు అంద్రే కోవల్స్కి

మొదటి ఆర్డర్‌కు నేను 9700 చెల్లించాను. ఆ తరువాత అతను మరో టాస్క్ ఇచ్చారు, అది 38,000. రెండు ప్రీపెయిడ్ టాస్కులు చేసిన తరువాత ఇవి సరిపోతాయి, అని అనుకున్నాను. కానీ అతను మళ్లీ మరో టాస్క్ ఇచ్చాడు అది 77,000.

ఆ డబ్బు చెల్లించకపోతే మీ డబ్బంతా పోతుంది, అని బెదిరించాడు. నాకు భయంగా అనిపించి, నా స్నేహితుని సహాయం తీసుకుని 77,000 రుణంగా తీసుకుని అతనికి పంపించాను. కానీ ఆ తరువాత కూడా మళ్లీ ఇంకొక టాస్క్ ఇచ్చాడు.

ఇలా టాస్క్ మీద టాస్కులు ఇచ్చి నప్పుడు ఆయన మోసపోయానని గ్రహించి సైబర్ పోలీసులకు సంప్రదించాడు. ఇలా విడతలవారీగా ఆయన ఒక లక్ష 30 వేల రూపాయలను పోగొట్టుకోవడం జరిగింది.

ఇచ్చోడ మండలంలోని ఒక వ్యక్తికి టెలిగ్రామ్ ద్వారా ఒక మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్‌ను వాట్సాప్‌లోకి మారుస్తూ, మీరు పెట్టుబడి పెడితే మీకు డబ్బు డబుల్ చేస్తాం అని చెప్పారు. నాకు, ఎంత పెట్టుబడి చేయాలనుకుంటున్నారు? అని అడిగారు. బాధితుడు 20,000 పెట్టుబడి చేస్తానని చెప్పాడు.

తరువాత వారు చెప్పారు, మీకు 1,39,900 లాభంగా వచ్చింది, కానీ మీరు దానిని విత్‌డ్రా చేసుకోవాలంటే ముందుగా 25 శాతం చెల్లించాలి, అన్నారు. ఆ కిందా బాధితుడు 34,975 చెల్లించాడు.

ఆ తరువాత, మీకు ఖాతా క్రియేట్ చేయాలంటే 39,999 మరోసారి చెల్లించాలి, అని చెప్పారు.

నా దగ్గర డబ్బు లేకపోవడం వల్ల నేను పంపలేకపోయాను. దాంతో, వారు నా ఖాతాను బ్లాక్ చేసి, వాట్సాప్ చాటింగ్‌ను కూడా క్లోజ్ చేశారు. టెలిగ్రామ్ కూడా డిలీట్ చేశారు. అని ఫిర్యాదు చేయగా, బాధితుడు మొత్తం చెల్లించిన మొత్తం 54,975. మోసపోవడం జరిగింది.

ఆన్‌లైన్ మోసాలు వ్యాపార మరియు పెట్టుబడి మోసాలు ఇతర రకాలుబాధితుడికి గుర్తు తెలియని టెలిగ్రామ్ ఐడీ నుండి ఒక మెసేజ్ వచ్చింది, అందులో క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్‌లో పెట్టుబడి పెట్టమని సూచిస్తూ ఒక లింక్ ఇవ్వబడింది. ఆ లింక్ ద్వారా బాధితుడు నమోదు అయ్యాడు. అనంతరం టెలిగ్రామ్‌లో పెట్టుబడి ఎలా చేయాలో వారికి గైడ్ చేశారు మరియు బాధితుడు డబ్బును పెట్టుబడి చేశాడు.తరువాత పెద్ద మొత్తం పెట్టుబడి చేసిన తర్వాత, బాధితుడు ఆ డబ్బును విత్‌డ్రా చేసుకోలేని పరిస్థితి ఎదురైంది. అప్పుడు అతనికి ఇది ఒక మోసం అని తెలిసి 1930 నంబర్‌ను సంప్రదించాడు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం...

**హైదరాబాద్ పెన్ పవర్:** పేద ప్రజలకు ఉండడానికి గూడు నీడ ఏర్పాటు చేయడమే తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న అన్నారు. జమ్మికుంట మండలంలోని నగురం గ్రామానికి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు తొమ్మిది ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న స హాజరై నగురం గ్రామానికి చెందిన అంతటి సంతోష్, కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా శనివారం రోజున ఇల్లు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ముగ్గుపోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న మాట్లాడుతూ గత బిఆర్ఎస్ 9 సంవత్సరాల ప్రభుత్వము హయాంలో ఏ ఒక్క నిరుపేద ప్రజలకు ఇల్లు కట్టించి ఇచ్చిన పాపాన పోలేదని అప్పటి తెలంగాణ ప్రదేశ్

కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి పేద ప్రజల సమస్యలు తెలుసుకొని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 13 నెలల వ్యవధిలోనే తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని హుజురాబాద్ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడానికి కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు, లకు

ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూర సంపత్ రావు, యువజన కాంగ్రెస్ నగురం గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సంపత్, నగురం మాజీ సర్పంచ్ అంతటి విమల, సమ్మయ్య, చెరుకు దేవేందర్, పోల్సాని శ్రీనివాసరావు, కవ్వంపల్లి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు...

# 500 రూపాయల నోట్లను ప్రభుత్వం ఉపసంహరించుకోవటం లేదు

హైదరాబాద్ పెన్ పవర్: ప్రభుత్వం 500 రూపాయల నోట్లను ఉపసంహరించుకోవటం లేదు. అవి చలామణీలోనే ఉంటాయి. ఈ నోట్లు దేశవ్యాప్తంగా చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయి. వాటి జారీ, స్వీకరణ యథావిధిగా కొనసాగుతుంది' అని ది ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో స్పష్టం చేసింది. ఇలాంటి తప్పుడు వార్తలను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించింది. రూ.2వేల నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు 19 మే 2023న ఆర్‌బీఐ ప్రకటించింది. అయితే, త్వరలో దేశంలో రూ.500 నోట్లను కూడా ప్రభుత్వం రద్దు చేయనుందంటూ ఓ వార్త తెగ వైరల్ అవుతోంది. 2026 మార్చి నాటికి రూ.500 నోట్లను ఆర్‌బీఐ చెలామణి నుంచి ఉపసంహరించుకుంటుందంటూ విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.'కాపిటల్ టీవీ' అనే యూట్యూబ్ ఛానల్ దీనిపై వీడియో సైతం రిలీజ్ చేసింది. 2026 మార్చి నాటికి రూ.500 నోట్లు చాలామణీలో లేకుండా పోతాయని పేర్కొంది. 12 నిమిషాల నిడివిగల ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. ఈ ప్రచారంపై ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్ తాజాగా స్పందించింది. 'కేంద్ర ప్రభుత్వం ఇటీవలే రూ.2 వేల నోట్లను రద్దు చేసిన విషయం తెలిసిందే.

# రాష్ట్రానికి కల్పతరువు కాళేశ్వరం..



హైదరాబాద్ పెన్ పవర్: : కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 'తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే.తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత %-% చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అక్కడ నీటి లభ్యత ఉండదు. ప్రాణహిత-చేవెళ్ల నీటి నిల్వ సామర్థ్యం కేవలం 11 టీఎంసీలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 141 టీఎంసీలు.. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదు. ఇందులో తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇట్లా ఆ పైసలు కాంగ్రెస్ నాయకులు తీసుకొని జేబులు నింపుకున్నరు.అప్పుడు మంత్రులుగా ఉన్నది కూడా ఇదే కోమటిరెడ్డి, ఉత్తమ్, శ్రీధర్ బాబులే. ఆనాడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి విమర్శించిండు. జలయజ్ఞం కాదు.. ధనం యజ్ఞం అన్నడు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అవినీతిని వెనకేసుకొస్తున్నడు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిండు. ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ.10 వేల కోట్లు ఖర్చు పెట్టినం, ఇంకో రూ.20 వేల కోట్లు పెడితే అయిపోతుండె అన్నడు. నేను లెక్కలన్నీ తీయిస్తే కాంగ్రెస్ ఖర్చు చేసింది రూ.3700 కోట్లు మాత్రమేనని తేలింది. ఎందుకీ గోబెల్స్ ప్రచారం?. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్నరు ఈ కాంగ్రెస్ నాయకులు. 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచింది కూడా వీళ్లే. ఆ తర్వాత కేంద్రానికి పంపినపుడు రూ.40,300 కోట్లకు పెంచారు ఇదే కాంగ్రెస్ నాయకులు. ఇదీ వీళ్ల నిర్వాకం.' అని హరీశ్‌రావు అన్నారు.కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తామని హరీశ్ రావు చెప్పారు. ఇక్కడ ఎవరూ భయపడడం లేదని తెలిపారు. తమకేం భయం లేదని, బాజాప్తా విచారణకు హాజరవుతామని స్పష్టం చేశారు.

# ఘోస్టు ఉద్యోగులపై దృష్టి పెట్టాలి

హైదరాబాద్ పెన్ పవర్: విశాఖ జీవీఎంసీలో కొంతమంది ఘోస్ట్ ఉద్యోగులు ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయని, దీనిపై అధికారులు దృష్టిసారించి ఉద్యోగానికి రాకున్నా జీతం తీసుకుంటున్నవారి సంగతి తేల్చాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. 68వ వార్డు పరిధిలో విశాఖ డెయిరీ వ్యర్థాలను వెనక్కి వదిలేస్తుండడంతో వ్యవసాయ భూములు నాశనం అవుతున్నందున ప్రత్యేకంగా డ్రెయిన్ నిర్మించాలని కోరారు. గాజువాక నుంచి ఎలమంచిలి వరకూ రాష్ట్ర రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. విశాఖ నగర అభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పనిచేస్తున్నారని, త్వరలోనే యువ అధికారిని జీవీఎంసీ కమిషనర్‌గా నియమిస్తారని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లపై గుడ్‌న్యూస్ ఇకపై సిటీల్లో జి+3 ఇళ్లు!

హైదరాబాద్ పెన్ పవర్: ఇందిరమ్మ ఇళ్లపై గుడ్‌న్యూస్ ఇకపై సిటీల్లో జి౩ ఇళ్లు

తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని నగరాలు, పట్టణాల్లోనూ విస్తరించనుంది. ఇప్పటివరకు గ్రామాల్లో మాత్రమే ఇళ్లు నిర్మించిన ప్రభుత్వం, త్వరలోనే సిటీలలో జి౩ అపార్ట్‌మెంట్ల రూపంలో ఇళ్లు నిర్మించాలని నిర్ణయించింది. పేదవాడల్లో నివసించే వారికి ఆధార్, ఫోన్ నంబర్లతో లిస్ట్ తయారు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల సహాయంతో ఇళ్లు కట్టి ఇవ్వనుంది. కాగా, జూలై నుంచే ఈ నిర్మాణాలు మొదలయ్యే అవకాశం ఉంది.

## 3318 అయుష్మాన్ ఆరోగ్య మందిర్ లకు 1060 కోట్లు

హైదరాబాద్ పెన్ పవర్:గత సంవత్సర కాలంలో మంత్రిత్వ శాఖ చేసిన కృషి, విజయాల్ని వైద్య, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాకు వివరించారు. విజయవాడ, గుణదలలోని హెూటల్ హయత్ ప్లేస్ లో మంత్రి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినందున చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్ని వివరించారు.

ఇన్సెంటివ్ కింద ఎన్ హెచ్ ఎం నుండి కేంద్రం రూ. 100 కోట్లు ఇచ్చింది. 3318 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లకు రూ. 1060 కోట్లు కేంద్రం ఇవ్వనుందని మంత్రి అన్నారు.

## రాజధాని మహిళల నిరసన

హైదరాబాద్ పెన్ పవర్:తుళ్లూరు లో రాజధాని మహిళలు నిరసన ర్యాలీ నిర్వహించారు. సాక్షి ఛానల్ తో పాటు కృష్ణంరాజు అనే వ్యక్తి పై ఫిర్యాదు చేసారు. కృష్ణంరాజు, అమరావతి మహిళల పై అసభ్యంగా మాట్లాడారని ఆరోపించారు. తుళ్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. కృష్ణంరాజు తో పాటు సాక్షి ప్రతినిధి కొమ్మినేని చిత్ర పటాలను చెప్పుతో కొట్టి నిరసన వ్యక్తం చేసారు.

## 50ముస్లిం సహోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్: బక్రీద్ పండగ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముస్లిం సహోదరులందరికీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం వనపర్తి పట్టణంలోని శ్రీనివాసపురం లో గల ఈద్గా వద్దకు చేరుకుని అలై బలై ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగనిరతికి, సహనానికి, ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ ముస్లిం సహోదరుల కుటుంబాలలో శాంతి నెలకొల్పాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ %ఓజు్‌%% గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు తీసుకురావడానికే ఈ రైతు మహోత్సవం



**హైదరాబాద్ పెన్ పవర్:** శనివారం పదివేల మంది రైతులు హాజరయ్యారు
150 స్టాల్స్ ఏర్పాటు చేశారువ్యవసాయ, వ్యవసాయన పరికరాల స్టాల్స్ వున్నాయి.ఫామ్ మెకనైజషన్ కు సంబంధించి యంత్రపరికరాలు కూడా స్టాల్స్ లో వున్నాయిబ్యాంకుల స్టాల్స్ కూడా వున్నాయి. ఎవరైనా ఈఎంఐ, కింద రుణాలు పొంది యంత్రాలు తీసుకోవచ్చురైతులకు వివిధ అంశాలపై శిక్షణ తరగతులు జరుగుతున్నాయి.రైతులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారుసిద్ధిపేట జిల్లాలో ఆయిల్ పామ్ పరిశ్రమను కూడా త్వరలో ప్రారంభించుకోనున్నాం

## తిరుమల లడ్డు కల్తీ వ్యవహారం ధర్మారెడ్డిని అరెస్టు చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంలో ఎంత పెద్ద వారైనా శిక్షలు అమలు చేయాలంటూ తిరుపతి జనసేన పార్టీ నాయకులు కిరణ్ రాయల్ కోరారు.అన్ని వ్యవస్థలను ధర్మారెడ్డి శాసిస్తూఎక చక్రాధిపత్యం కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంలో అధికారులు వెంటనే స్పందించి ధర్మారెడ్డిని అరెస్టు చేయాలంటూ అయన అన్నారు.
లడ్డులో ఏమాత్రం నెయ్యి లేకుండా కొన్ని రకాల పదార్థాలతో తయారు చేశారని ఆరోపించారు. తమ నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధర్మారెడ్డి కుతంత్రాలపై లేఖ రాస్తానని అన్నారు.

## రాయితీ విత్తనాలను పంపిణీ చేసిన మంత్రి కొండపల్లి

**హైదరాబాద్ పెన్ పవర్:** గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవర ణలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రాయితీ పై విత్తనాలు పంపిణీ చేశా రు.అనంతరం 80 శాతం రాయితీ తో ఎగ్రికల్చర్ డ్రోన్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటు వ్యవసాయ లాభసాటిగా చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపా రు. రైతులకు యంత్ర పరికరాలు, విత్తనాలు ఎరువులు రాయితీ పై అందజేస్తామని తెలిపారు. అనం తరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయు డు మాట్లాడుతూ నేరుగా రైతులు వద్దకే ఎరువులు విత్తనాలు అందిం చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కె ట్ కమిటీ చైర్మన్ పి.వి వి గోపాల రాజు, వ్యవసాయ శాఖ జెడి వీటి రామారావు, మాజీ ఎంపీపీ గంట్యా డ శ్రీదేవి, కొండపల్లి భాస్కర్ నాయు డు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

**హైదరాబాద్ పెన్ పవర్:**
గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టును ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు.గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్‌ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడు. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు నష్టం జరిగితే ఎన్‌డీఎస్‌ఏ రాదు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత తీసుకునేవారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు.కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ సంస్థ ఎన్‌డీఎస్‌ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ పేరుతో నాటకాలు ఆడుతున్న విషయంలో వాస్తవాలను బట్టబయలు చేయడానికే హరీశ్ రావును తానే కోరాను. ఈ పరంపరలో ఇది మొదటి మీటింగ్. డాలస్, లండన్‌లో చాలామంది ఎన్ఆర్ఐలు తమకు కూడా వివరాలు చెప్పాలని, మేము కూడా సోషల్ మీడియాలో చెప్తామన్నారు. ఈ విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటున్నడు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవాదులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నరు, వాస్తవాలు చెప్పాలని కోరారు. జిల్లాల్లో కూడా ఇలాంటి మీటింగ్‌లు ఏర్పాటు చేస్తాం. ఇది మొదటి ప్రయత్నం కాదు. ఇప్పటికే మేడిగడ్డం పోయాం. దానిని వెంటనే రిపేర్ చేయాలని, నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదని ఎన్‌డీఎస్‌ఏ యాక్ట్ కూడా చూపెట్టాం. ఓనరే రిపేర్ చేయాలని అందులో ఉంది. ప్రభుత్వం దానిని ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. రైతుల పొలాలను ఎండబెడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలి. గోదావరి జలాల విషయంలో ఏపీ అనుమతుల్లేకుండా కడుతున్న ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి మాట్లాడడు, బీజేపీ కేంద్ర మంత్రులు మాట్లాడరు, కాంగ్రెస్ బీజేపీ వాళ్లు నోరు తెరవరు. అందుకే గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష.' అని కేటీఆర్ అన్నారు.



## మహారాష్ట్ర తరహాలో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ రిగ్గింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** గత ఏడాది నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగినట్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అదే తరహాలో ఈ ఏడాది బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో రాహుల్ ఇవాళ ఓ పోస్టు పెట్టారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల రిగ్గింగ్‌పై రాహుల్ రాసిన కథనాన్ని ఓ పత్రికలో పోస్టు చేశారు. ఆ పత్రిక రిపోర్టును ఆయన తన ఎక్స్‌లో పోస్టు చేశారు. రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి 2024 మహారాష్ట్ర ఎన్నికలు బ్లూప్రింట్ అని, ఆ రిగ్గింగ్ ఎలా జరిగిందో ఈ ఆర్టికల్‌లో తెలుస్తుందని రాహుల్ వెల్లడించారు. అయిదు దశల్లో రిగ్గింగ్ జరుగుతుందని తన కథనంలో రాహుల్ తెలిపారు. తొలి దశలో ఎన్నికల సంఘంలో రిగ్గింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఎలక్టోరల్ రోల్‌కు నకిలీ ఓటర్లను జోడిస్తారన్నారు. ఆ తర్వాత బోగస్ ఓట్ల ఆధారంగా బీజేపీ గెలుస్తుందన్నారు. ఆధారాలను దాచిపెడుతారని చెప్పారు. రిగ్గింగ్‌ను మ్యాచ్ ఫిక్సింగ్‌తో పోల్చారు. చీటింగ్ చేసిన పార్టీ గెలుస్తుందని, కానీ దాని వల్ల వ్యవస్థలన్నీ నష్టపోతాయన్నారు. ప్రజల్లో విశ్వాసం నాశనం అవుతుందన్నారు. మహారాష్ట్రలో జరిగిన మ్యాచ్ ఫిక్సింగ్ .. త్వరలో బీహార్ ఎన్నికల్లో జరుగ బోతోందన్నారు.

# ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎలాన్ మస్క్ కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు యోచన ..

హైదరాబాద్ పెన్ పవర్:
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పేస్ ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య వివాదం రోజురోజుకూ ముదురుతున్నది. నిన్నమొన్నటి వరకు చెట్టాపట్టాలేసుకుని తిరిగిన ఈ ఇద్దరూ ఇప్పుడు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు సొంత డబ్బును నీళ్లలా ఖర్చు చేసిన మస్క్ ఇప్పుడు అదే ట్రంప్ వైఖరిని తప్పుబడుతున్నారు. ఇటీవలే డోజ్ శాఖ నుంచి వైదొలిగిన మస్క్.. బహిరంగంగానే ట్రంప్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. ప్రస్తుతం వీరి మధ్య విభేదాలు కొత్త చర్చకు దారి తీశాయి.ట్రంప్‌తో విభేదాల వేళ ఎలాన్ మస్క్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు గురించి మస్క్ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. మధ్య వయస్కుల్లో 80 శాతం అమెరికన్లకు ప్రాతినిధ్యం వహించేలా కొత్త పార్టీ స్థాపించడానికి ఇది తగిన సమయమేనా..? అంటూ తనకున్న 20 కోట్ల మందికి పైగా ఫాలోవర్లను ప్రశ్నించారు. దీని కోసం పోల్ పెట్టారు. ఆసక్తికరంగా 80శాతం మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు.

# సింధూ జలాల ఒప్పందం పునరుద్ధరించండి.. భారత్‌ను అభ్యర్థిస్తూ నాలుగు లేఖలు రాసిన పాకిస్థాన్

హైదరాబాద్ పెన్ పవర్:
పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందంపై పునరాలోచన చేయాలని పాకిస్థాన్ కోరుతోంది. ఇప్పటికే ఇండియాకు నాలుగు లేఖలు కూడా రాసినట్లు తెలుస్తోంది. సింధూ నదికి చెందిన నీళ్లు ఇండియా అడ్డుకున్న నేపథ్యంలో.. పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం మొదలైనట్లు కొన్ని వర్గాల ద్వారా తెలుస్తోంది. ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేస్తూ సింధూర్ ఆపరేషన్ చేపట్టిన తర్వాత కూడా ఇండస్ వాటర్ ట్రీటీపై పాకిస్థాన్ లేఖ రాసినట్లు చెబుతున్నారు.ఉగ్రవాదం, వాణిజ్యం ఒకే విధానంగా ఉండడం కుదరదని ఇండియా తేల్చింది. రక్తం, నీళ్లు కూడా ఒకే చోట ప్రవహించవన్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని పరస్పర విశ్వాసం, స్నేహం ఆధారంగా రూపొందించారు. కానీ సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడుతున్న పాకిస్థాన్ చర్యలను భారత్ ఖండిస్తోంది. పాకిస్థాన్ నీటి వనరుల శాఖ కార్యదర్శి సయ్యిద్ అలీ ముర్తాజా ఆ లేఖలను .. కేంద్ర జలశక్తి మంత్రిత్వ కార్యాలయానికి పంపినట్లు స్పష్టం అవుతున్నది. ఆ లేఖను మళ్లీ



విదేశాంగ కార్యాలయానికి పంపారు.నీటి సంక్షోభాన్ని పరిష్కరించకుంటే ఆకలితో చస్తామని, సింధూ పరివాహక ప్రాంతం తమకు జీవాధారం అని, మూడో వంతు నీళ్లు తమకు దేశం బయటి నుంచి వస్తోందని, సింధూ బేసిన్‌పై 10లో 9 మంది ఆధారపడుతారని, 90 శాతం పంటలు ఆ జలాలపైనే ఆధారపడుతాయని, పవర్ ప్రాజెక్టులు, డ్యాంలు అన్నీ సింధూ నదిపైనే కట్టారని, మాపై వాటర్ బాంబు పడినట్లు ఉందని, దాన్ని త్వరగా డిఫ్యూజ్ చేయాలని ఇటీవల పాకిస్థాన్ సేనేటర్ సయ్యిద్ అలీ జాఫర్ తెలిపారు. సింధూ, జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లజ్ నదులకు చెందిన నీటిని వాడుకునేందుకు 1960లో ఇండస్ వాటర్ ట్రీటీని ఏర్పర్చుకున్నారు.

# విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్ఐపై దాడి కాంగ్రెస్ నేతల దాడి

హైదరాబాద్ పెన్ పవర్:
ఖమ్మం జిల్లా కల్లూరులో కాంగ్రెస్ నేతలు రెచ్చిపోయారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్ఐపై దాడి చేశారు. ఆమె ఛాతీపై చేయి వేసి పక్కకు తోసేశారు. శుక్రవారం రాత్రి తల్లాడకు చెందిన కాంగ్రెస్ నేత రాయల రాము కల్లూరు ఎన్ఎస్పీలోని ఓ హోటల్‌కు వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న రాము.. పరోటా విషయంలో హోటల్ సిబ్బందితో వాగ్వాదం పెట్టుకున్నాడు. గొడవ ముదరడంతో రాము తన అనుచరులకు సమాచారం ఇచ్చాడు. తల్లాడ నుంచి కల్లూరుకు భారీగా చేరుకుని హల్‌చల్ చేశారు.దీంతో హోటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న కల్లూరు ఎస్ఐ హరిత.. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. కానీ వారు వినకపోవడంతోపాటు మరింత రెచ్చిపోయారు. కాంగ్రెస్ నేత రాయల రాము సహా అతని అనుచరులు పోలీసులను దూషిస్తూ మహిళా ఎస్ఐతో వాగ్వాదానికి దిగారు. పరుష పదజాలంతో ఆమెను దూషించారు. దీంతో ఎస్ఐ హరిత.. రాముపై చేయి చేసుకున్నారు. నన్నే కొడతావా అంటూ మహిళ అనికూడా చూడకుండా ఆమె ఛాతీపై చేసివేసి తోసేశాడు. అప్రమత్తమైన పోలీసులు రాముతోపాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. మొత్తం ఆరుగురిపై కేసు నమోదుచేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. అధికారం మదంతో రెచ్చిపోయిన కాంగ్రెస్ నాయకులు మహిళా ఎస్ఐపై దాడిచేయడం పట్ల నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల బంధువుల అందోళన

హైదరాబాద్ పెన్ పవర్: ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ రూమ్ వద్ద రోగి బంధువుల ఆందోళన చేశారు. బాత్ రూం లు శుభ్రం చేయకపోవడం, బయోవేస్ట్ క్లీన్ చేయకపోవడం నీరు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. నీరు లేకుండా, పరిసరాలు శుభ్రంగా లేకుండా అప్పుడే పుట్టిన చిన్నారుల నుండి, గర్భిణీ స్త్రీల వరకు కొత్త రోగాలకు గురయ్యే అవకాశం ఉందని వాపోయారు. సొంత డబ్బులతో బయటనుండి నీరు కొనుక్కోవాల్సి వస్తుందని. అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన వినకపోవడంతో సూపరిండెంట్ రూం వద్ద ఆందోళన చేయడంతో సంభందిత అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## దంపతులకు సర్దిచెప్పేందుకు వెళ్లిన మహిళకు కత్తిపోట్లు పరిస్థితి విషమం



హైదరాబాద్ పెన్ పవర్: మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి మధుబన్ కాలనీలో దారుణం జరిగింది. జుబేదా బేగం అనే మహిళను సలీం అనే వ్యక్తి కత్తితో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఘర్షణ పడుతున్న భార్యాభర్తలకు సర్దిచెప్పేందుకు జుబేదా వెళ్లింది. దాంతో సలీం మాకే నీతులు చెబుతావా అంటూ కోపోద్రిక్తుడైయాడు. ఇంట్లో ఉన్న కత్తితో జుబేదా పై దాడి చేసాడు. దాంతో జుబేదా తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పద్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన త్రిపుర గవర్నర్

హైదరాబాద్ పెన్ పవర్:
దివంగత బీజేపీ నేత పద్మారెడ్డి కుటుంబ సభ్యులను త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డినాచారం లోని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. తరువాత అయన మాట్లాడుతూ పద్మా రెడ్డి భారతీయ జనతా పార్టీకి పాత కార్యకర్త, నేను పార్లమెంటు ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో పోటీ చేసిన సందర్భంలో కన్వీనర్ గా ఉండి పార్టీ కోసం పనిచేసిన గొప్ప నాయకుడు, నాకు చాలా ఆప్తుడు.పద్మా రెడ్డి హఠాన్మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జీవీఎంసీకి కమిషనర్ కావాలి

హైదరాబాద్ పెన్ పవర్:
నాలుగు నెలలుగా విశాఖ కమిషనర్ లేకపోవడం సరికాదని, దీనిపై కార్పొరేటర్లతోపాటు ఎమ్మెల్యేలంతా తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిద్దామని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ ప్రతిపాదించారు. రోడ్లను తవ్వేసి సరిగా పూడ్చడం లేదని ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టర్లు 25 శాతం లెస్‌కు ఎలా టెండర్ వేస్తున్నారని, దీనిలో ఇంజనీరింగ్ అధికారుల పాత్రపై ఆరోపణలు ఉన్నాయన్నారు.

# వివాదంలో మంత్రి సవిత

హైదరాబాద్ పెన్ పవర్: రాష్ట్ర మహిళా మంత్రి సవిత వివాదంలో ఉన్నారు. సి ఎస్ డి టి ఇచ్చిన బొకేను ఏపీ మహిళా మంత్రి సవిత విసిరి పారేశారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. అధికారులతో మంత్రి సవిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతన్ సమక్షంలో%ొ% పూల బొకేను ఏపీ మంత్రి సవిత విసిరి పారేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. ఈ సంఘటనపై ఏపీ ప్రజలు ఫైర్ అవుతున్నారు. బొకే ఇస్తే తీసుకోవాలి.. పక్కకు పెట్టాలి. లేకపోతే తన అధికారులకు ఇవ్వాలి కానీ ఇలా విసిరి పారేయడం ఏంటని.. ఫైర్ అవుతున్నారు జనాలు. మరి ఈ సంఘటనపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలా స్పందిస్తారో చూడాలి.

# రాష్ట్ర మహిళలందరినీ బాధిస్తున్నాయి.

హైదరాబాద్ పెన్ పవర్:రాజధాని అమరావతి పై జర్నలిస్ట్ కృష్ణంరాజు,సాక్షి ప్రతినిధి కొమ్మినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ కాంగ్రెస్ సీనియర్ మహిళా నేత సుంకర పద్మశ్రీ మండిపడ్డారు. సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ జగన్ %ు% పేటియం బ్యాచ్ రాజధాని అమరావతి పై ఇంకా విషం చిమ్ముతున్నారు. రాజధానిపై సాక్షి ప్రతినిధి కొమ్మినేని శ్రీనివాస్ రావు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలపై వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలి. మీ ఇంట్లో మహిళలు లేరా? సాక్షి పత్రిక నడుపుతోంది కూడా ఓ మహిళేగా. అమరావతి అంటే జగన్%ు% కో కి ద్వేషం. ఎన్నికల్లో డిపాజిట్లు రాకుండా ప్రజలు బుద్ధిచెప్పినా సిగ్గురాలేదని అన్నారు. వాళ్ళు చేసిన వ్యాఖ్యలతో వాళ్ళ ఇంటి మహిళలు సైతం వారిని చీత్కరిస్తున్నారు. మీరు చేసిన వ్యాఖ్యలతో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు మిమ్మల్ని అసహ్యించు కుంటున్నారు. బహిరంగంగా మీరు కనిపిస్తే మిమ్మల్ని చీపుర్లు,చెప్పులతో కొట్టేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. వారు చేసిన వ్యాఖ్యలు కేవలం అమరావతి రాజధాని మహిళలను మాత్రమే బాధించడం లేదు...రాష్ట్ర మహిళలు అందరినీ బాధిస్తున్నాయి. ఇప్పటికే మీ నాయకుడు...మీ పార్టీ అమరావతి మహిళల కన్నీటిలో కొట్టుకుపోయింది. ఇపుడు మీరు చేసిన వ్యాఖ్యలతో రాష్ట్ర మహిళలు తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నారు. మిమ్మల్ని కన్న తల్లి,కట్టుకున్న భార్య,తోబుట్టువులు సైతం అసహ్యించుకున్నారని అన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారయత్నం

హైదరాబాద్ పెన్ పవర్:

చింతకాని మండలం కొదుమూరు గ్రామంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏళ్ల మైనర్ బాలికపై ఓ యువకుడు అత్యాచార యత్న నికి పాల్పడ్డాడు నిందితుడు ఖమ్మం పట్టణం కొత్తగూడెం గ్రామానికి చెందిన ఎస్.కె ఇర్ఫాన్ (24) అనే యువకుడు గా గుర్తించారు. చింతకాని మండలం కోదుమూరు గ్రామంలో షేక్ ఇర్ఫాన్ అనే యువకుడు ముస్లింలకు మత ప్రచారం కోసం వచ్చి ఇంట్లో ఒంటరిగా వున్న మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడని స్థానికులు తెలిపారు. మైనర్ బాలిక కేకలు వేయడంతో పక్కనే ఉన్న స్థానికులు గమనించి యువకుడి నీ పట్టుకొని తాళ్లతో చేతులను కట్టేసి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. బాధితురాలి కుటుంబ సభ్యులు చింతకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు

# వరుణ్ హై స్కూల్ కు ప్రతిభా అవార్డు

హైదరాబాద్ పెన్ పవర్: బ్రహ్మంగారి మఠం లోని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు ప్రతిభ అవార్డు దక్కింది 2025 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో 584/600 లకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా అవార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసినదే బ్రహ్మంగారిమఠంలోని వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో పదవ తరగతి చదివిన ఎల్ వెంకట చరణ్య కు ప్రతిభ అవార్డు దక్కినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి ప్రధానోపాధ్యాయుడు డీ ప్రణయ్ కుమార్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ 1993లో ప్రారంభమైన మా పాఠశాల గత 33 సంవత్సరాలుగా బ్రహ్మంగారి మఠం మండలంలో అద్భుత ఫలితాలను సాధించడంతోపాటు క్రమశిక్షణకు నాణ్యమైన చదువుకు మారుపేరుగా వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అన్నారు ఇప్పటివరకు మా పాఠశాలలో అనేకమందికి ప్రతిభా అవార్డులు గతంలో వచ్చాయని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం లేక వచ్చాక మళ్ళీ ప్రతిభ అవార్డులను ప్రకటించిందని అందులో కూడా మా పాఠశాల విద్యార్థిని %శ్రీ% వెంకట శరణ్య ఉందన్నారు అంతేకాకుండా మా పాఠశాలలో చదివిన అనేక మంది విద్యార్థినీ విద్యార్థులు దేశ విదేశాలలో సైతం అనేకమంది ఇంజనీర్లుగాను సైంటిస్టులు గాను పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు ఈ ప్రతిభ అవార్డు వచ్చేందుకు కృషిచేసిన మా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు భవిష్యత్తులో కూడా ఇలాంటి అవార్డులు మరెన్నో సాధించాలని ఈ సందర్భంగా ఆ విద్యార్థిని ఆశీర్వదించారు

# బంగారు పతకాలు సాధించిన శివాని ,చందనలు



హైదరాబాద్ పెన్ పవర్:జవహర్ నవోదయ విద్యాలయ వలసపల్లి అన్నమయ్య జిల్లాలో 12వ తరగతి చదువుతున్న దివ్యాంగురాళ్లయిన శివాని మరియు చందనలు సాధించిన బంగారు పతకాలు భవిష్యత్తు తరాలకు ఆశా కిరణాలని మరియు అన్నమయ్య జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శనివారం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో అంతర్జాతీయ మరియు జాతీయస్థాయిలలో బంగారు పథకాలను సాధించిన శివాని మరియు చందన లను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రత్యేకంగా అభినందించారు. జవహర్ నవోదయ విద్యాలయ, వలసపల్లి అన్నమయ్య జిల్లాలో 12వ తరగతి చదువుతున్న దివ్యాంగురాలైన శివాని జాతీయ మరియు అంతర్జాతీయ ప్యారాస్పోర్ట్స్ థాయిలాండ్ లో జరిగిన షార్ట్ పుట్ మరియు జావలిన్ త్రో పోటీలలో లలో 07 గోల్డ్ మెడల్స్ మరియు 01 సిల్వర్ మెడల్ ను సాధించారు. అదే పాఠశాలలో 12వ తరగతి చదువుతున్న దివ్యాంగురాలైన కే. చందన, జాతీయ స్థాయిలో బంగారు పథకాన్ని సాధించి విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గీత మాట్లాడుతూ నవోదయ విద్యాలయ సమితి మరియు ఆదిత్య మెహతా ఫౌండేషన్ సంయుక్తంగా పేరా స్పోర్ట్స్ నందు శిక్షణ ఇచ్చారని పేర్కొన్నారు. మీరు ఈ పథకాలు సాధించి ఎంతోమంది యువతకు స్ఫూర్తినిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ దివ్యాంగురాళ్లయిన శివాని మరియు చందనలు సాధించిన బంగారు

మరియు వెండి పథకాలు సాధించడం ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శమని వీరు సాధించిన విజయాలు భవిష్యత్తు తరాలకు ఆశా కిరణాలుగా నిలుస్తాయని కొనియాడారు.

# మండలంలో ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ వేడుకలు



హైదరాబాద్ పెన్ పవర్:

కౌతాళం మండలం లో ముస్లిం సోదరులు శనివారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాలలో మసీదులలో. ఈద్గా లలో ఈమమ్ లు మోలి సబ్ లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రవక్త గురించి ఇమామ్ సద్దాం హుస్సేన్ త్యాగాల పండుగ బక్రీద్ ..బక్రీద్' పండుగ అసలు పేరు- ' ఈదుల్ - అద్ హా' అంటే %-% "త్యాగాల ప్రతిఫలం పండుగని పేర్కొన్నారు. ప్రతీ వ్యక్తి ప్రవృత్తిలో "దాన గుణాన్ని" "త్యాగనిరతిని" పెంపొందించటానికి "త్యాగాల పండుగ అని నిర్దేశించటం జరిగిందన్నారు. త్యాగాల పండుగ సంక్షిప్తంగా ప్రవక్త ఇబ్రాహీం (అలై) దైవ మార్గంలో చేసిన ఖుర్బానీ గుర్తు గా దైవ మార్గంలో ఒక గొర్రెనో, మేకనో, లేక ఒంటెనో ఖుర్బానీ ఇవ్వాల్సిందిగా నిర్దేశించటం జరిగింది. దానికి కారణం ఆ ఖుర్బానీ ఇవ్వగా వచ్చిన మాంసంలో మూడు భాగాలు చేసి ఒక భాగం బీదలకు పంచాలి తద్వారా ఎందరో ఆకలితో అలమటించే బీదలకు రుచికరమైన ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుంది. మరొక భాగం బంధువులు దగ్గరవారు ఇరుగుపొరుగు వారికి దానం చేసి మిగిలిన ఒక భాగం స్వయంగా తినటం కోసం అన్న ఉద్దేశంతో మాత్రమే!అసలు ఖుర్బానీ ఇవ్వాల్సినవి ఏమిటి?ధర్మంలో ప్రార్థన, ఉపవాసం, కుర్బని ఇవ్వటం ఏదో పుణ్యం కోసం యాంత్రికంగా చేసుకుపోవటానికి నిర్దేశించినవి కావు. కానీ, వాటి నిర్వర్తించటం ద్వారా ఉన్నత విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని నిర్మించి.. మంచిపనులు చేసే ప్రవృత్తిని జనింపజేయటమే!అమితంగా ప్రేమించే ధనాన్ని త్యాగం చెయ్యగలగాలి. ప్రేమించే వస్తువులను త్యాగం చెయ్యగలగాలి. ఇష్టపడే ఆహార పదార్థాలను త్యాగం చెయ్యగలగాలి. ఈ విధంగా మనిషి అమితంగా ప్రేమించే పై వాటిని త్యాగం చెయ్యటంతో పాటు మనిషి.. ఇతరుల పట్ల ఉండే ఈర్ష్యా- ద్వేషాలను ఖుర్బానీ ఇవ్వాలి. వదులుకోలేని బలహీనతలను ఖుర్బానీ ఇవ్వాలి..చెడు కోరికలను, చెడు ఆలోచనలను ఖుర్బని ఇవ్వాలని కోరారు. త్యాగనిరతిని వ్యక్తిత్వంలో కలిగి ఉన్నప్పుడే ఖుర్బానీ ఇవ్వటమనే ప్రక్రియకు,సార్థకత,చేకూరుతుందని దైవమార్గంలో ఇచ్చే (ఖుర్బానీ) అసలు ఉద్దేశాన్ని అర్థం చేసుకుని బక్రీద్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని. కోరారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు పండుగ శు భాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం

హైదరాబాద్ పెన్ పవర్: జూన్ 21న ప్రపంచ యోగా దినోత్స వాన్ని విశాఖలో ఘనంగా నిర్వహి స్తున్నామని విశాఖ ఎంపీ భరత్ తెలిపారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. విశాఖపట్నంలో జరిగే యోగా కార్య క్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమో దీ హాజరవుతున్నారని చెప్పారు. విశాఖలో నిర్వహించే యోగాకు ప్రపంచ రికార్డ్ కోసం సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం సౌత్ కోస్ట్ రైల్వేజోన్కి జీఎంని నియమించిందని విశాఖపట్నం ఎంపీ భరత్ వెల్లడించారు. విశాఖ రైల్వేస్టేషన్ అప్గ్రేడేషన్ జరుగుతుం దని.. సుమారుగా 500 కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. రైల్వే జోన్ పనులు వేగవంతంగా చేస్తున్నామని అన్నారు.ఆంధ్ర యూని వర్సిటీలో మార్పులు చేస్తున్నామని తెలిపారు. కచ్చితంగా మార్పులు ఉంటాయని వివరించారు. స్టీల్ ప్లాంట్, కాంట్రాక్ట్ కార్మికులను తొలగించింది వాస్తవమేనని.. అవసరమైన మేరకు కార్మికులను విధుల్లో ఉంచి మిగతా వారిని తొలగిస్తున్నారని వెల్లడించారు విశాఖపట్నం ఎంపీ భరత్.

## జాబితాపూర్ లో బడిబాట కార్యక్రమం.



హైదరాబాద్ పెన్ పవర్: జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో శనివారం రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జూన్ 6 నుండి 19 నిర్వహించు బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ సహకారం తో ఇంటింటికి తిరిగి,కరపత్రాలు అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలలో ఉండే సదుపాయాల తెలియజేశారు. అత్యధిక విద్య అర్హతలు కలిగిన, ఎక్కువ అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యా భోధన జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు శేష చలపతి తెలిపారు. గ్రామంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎం,అమరేశ్వరి,బి,రాజసాగర్, రాజు,కే,శ్రీనివాస్,బి శ్రీనివాస్, అంగన్వాడి టీచర్స్ ఉమారాణి, స్వరూప, కళావతి,జమున తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన మద్దికేర కేజీబీవీ విద్యార్థులు




హైదరాబాద్ పెన్ పవర్: మండల కేంద్రమైన మద్దీ తీరంలోని గల కస్తూరిబా పాఠశాలకు సంబంధించి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కస్తూరిబా పాఠశాల ఎస్.ఓ జ్యోతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఓ జ్యోతి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలలో 21 మంది విద్యార్థులు రాయగా 20 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్.ఓ జ్యోతి తెలియజేశారు.అదేవిధంగా ఇంటర్మీడియట్ నందు ఇంప్రూవ్మెంట్ పరీక్షలు రాసిన ముగ్గురు విద్యార్థులకు కూడా మార్కులు పెరిగినట్లు ఎస్.ఓ జ్యోతి తెలియజేశారు.

# కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూ.31 కోట్లతో ఉపాధి నిధులతో రోడ్ల నిర్మాణం:



కరీంనగర్ పెన్ పవర్: సీఆర్ఐఎఫ్ నిధులతో 1314 కి.మీల పరిధిలో రోడ్లను విస్తరించాం పీఎంజీఎస్ వై కింద మారుమూల గ్రామాల్లో రోడ్లను నిర్మించాం.

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి

కొత్తపల్లిలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన రోడ్డను ప్రారంభించిన కేంద్ర మంత్రి.

ఆసిఫ్ నగర్ లో ఎంపీ లాడ్స్ నిధులతో కూరగాయల మార్కెట్ షెడ్ కు శంకుస్థాపన

కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.31 కోట్ల 12 లక్షల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అంతర్గత రోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్ నగర్ లో 9 లక్షల 50 రూపాయల ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించనున్న మార్కెట్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొత్తం పెద్ద ఎత్తున పనులు కొనసాగుతున్నాయి. ప్రధానంగా రోడ్లను నిర్మిస్తున్నాం. ఈసారి ఈ పథకం కింద దాదాపు 31 కోట్ల 12 లక్షల రూపాయల పనులు జరుగుతున్నాయి. ఈ కొత్తపల్లి మండలంలో రోడ్ల నిర్మాణం కోసం ఈ ఏడాది 74 లక్షల రూపాయలను విడుదల చేశారు. అందులో భాగంగా ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. అని పేర్కొన్నారు.

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి సిఆర్ ఐ ఎఫ్, కింద రూ. 291 కోట్లను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు రోడ్లను నిర్మించామన్నారు. తెలంగాణలోనే అత్యధికంగా సిఆర్ ఐఎఫ్, నిధులను తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్లను నిర్మించగలగడం సంతోషంగా ఉందన్నారు. ఇవిగాకుండా ప్రధానమంత్రి సడక్ యోజన కింద వందల కోట్లను ఖర్చు చేసి మారుమూల గ్రామాల్లో రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే.. జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లు ఖర్చు చేసినం కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి నేషనల్ హైవేల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అతి త్వరలోనే కరీంనగర్– జగిత్యాల రోడ్డ నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నం అని పేర్కొన్నారు.

ప్రయాణీకులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నేషనల్ హైవే నిధులతో రాజీవ్ రహదారిని విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పారు. అయితే ప్రస్తుతం స్టేట్ హైవేగా ఉన్న ఈరోడ్డు మెయింటెనెన్స్ కు సంబంధించి కాంట్రాక్ట్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడుకుని సమస్యను సెటిల్ చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపితే వెంటనే రాజీవ్ రహదారిని విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ



హైదరాబాద్ పెన్ పవర్:మండల కేంద్రమైన తుగ్గలి లో శనివారం రోజున ప్రభుత్వ రాయితీతో కూడిన వేరుశనగ విత్తనాలను టిడిపి నాయకులు, అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ మండలానికి 1605 క్వింటాల్ వేరుశనగ, 30 క్వింటాల్ కందులు,11 క్వింటాల్ మినుములు,5 క్వింటాల్ కొర్రలు మరియు 1 క్వింటాల్ పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు తుగ్గలి మండలానికి మంజూరు అయ్యాయని ఆయన తెలియజేశారు.వేరుశనగ క్వింటం మొత్తం ధర 9300,సబ్సిడీ ధర 3720 రూపాయలు,రైతులు చెలించాల్సిన ధర 5580 రూపాయలయని,గరిష్టంగా 90కేజీలు విత్తనం అందజేస్తామని ఏవో తెలియజేశారు. వేరుశనగ విత్తన సాగులో రైతుల తప్పకుండా నితిన్ శుద్ధి చేసుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు.అనంతరం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,సర్పంచ్ రవి, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, మనోహర్ చౌదరి,వ్యవసాధికారి పవన్ కుమార్ లు రైతులకు వేరుశనగ విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్,తిమ్మయ్య చౌదరి,టిడిపి నాయకులు బాలన్న, విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి,లక్ష్మీనారాయణ, తిమ్మప్ప,మాజీ వైస్ ఎంపీటీసీ వెంకటేష్,వ్యవసాయ విస్తరణ అధికారులు,లోహిత్,స్రవంతి,రైతులు మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.